# కళ్ళు



— కుమారి భిశ్వంభర జయంతి

**చ**చ్చిపోవాలనిపిస్తోంది.

బ్రతికి బట్టకట్టాలని లేదు.

కాకిలా కలకాలం జీవించేకంటే 'హంస'లా ఆర్నెల్లు జీవించి ఈ తనువు చాలించి ఉంటే ఎంత బావున్ను !

హంస !

తన బ్రతుకు హంసలా సాగిందా ? క్షణ—క్షణం మనసు హింసలపాలై ప్రతి పూటా యమగండంలా గడిచింది. నరకయాతన అనుభవించి — నలభై ఏళ్ల కాయం అరవై ఏళ్ల వార్ధక్యం తెచ్చుకుంది.

సూదంటు రాయిలా పనిచేసిన కళ్ళు — గాజుకళ్ళలా కళావిహీనమైపోయాయి. ఉక్కు ముక్కల్లా బిందెలకొద్దీ నీళ్ళు మోసిన కాళ్ళు చొప్పకర్రల్లా చచ్చుబడిపోయాయి.

రోజంతా బట్టలుతికిన చేతులు — అంట్లు అరిగేలాతోమగలిగిన దుక్కల్లాంటి చేతులు బక్క చిక్కి తోటకూర కాడల్లా తయారయాయి. జవసత్వాలుడిగి—జీర్ణశక్తి నశించిపోయిన ఈ తనువు మరిక ఉండెందుకు ?

తిండి కరువైన రోజుల్లో తినడానికి అర్రులు చాచిన నోరు — ఇప్పుడు ఎన్ని ఉన్నా నాలుక ఏ రుచీ సహించలేకపోతోంది.

రెండు చేతులా సంపాదిస్తున్న కొడుకు కష్టాన్ని అనుభవించలేని దరిద్ర జీవితం — ఎందుకు ?

ఇంకా ఎన్నాళ్ళీ రోగిష్టి జీవితం ?

ఇంకా ఎన్నేళ్ళీ పాపిష్టి జీవనం ?

బ్రతికి ఏం చేయాలి ? ఎవరిని ఉద్ధరించాలి ? ఉండి ఏం సాధించాలి ?

కొడుకు — కోడలు అన్యోన్యంగా జీవిస్తున్నారు.

ఇద్దరు పిల్లలు.

మనవడు — మనవరాలు !

ఇల్లు స్వర్గంలా ఉంది.

స్వర్గం !

స్వర్గంలాంటి గృహం.

తను చూసిందా ?

ఇల్లునిగాని — పిల్లల్నిగాని చూడగలిగిందా? కన్నకొడుకు ఏరికోరి కులాంతర వివాహం చేసుకున్నాడు. ఆ మహాతల్లి ఎలా ఉందో ?!

స్వర్గమనుకుంటున్న ఇల్లు ఎలా ఉందో ?

గదిలో తను బందీ. పడుకున్న మంచమే తనకు లోకం. తన తిండీ—బట్ట—తన మందులు—అన్నీ — తనకు అవసరమైనవన్నీ తన ప్రక్కనే ఉంటాయి.

సమయానుకూలంగా అన్నీ సమకూరుస్తుంది కోడలు.

ఉదయం లేవగానే 'టీ' ఇవ్వటం మొదలు — రాత్రి పడుకునే ముందు పాలు త్రాగేవరకూ దగ్గరుండి సపర్యలు చేస్తుంది.

మళ్ళా ఉదయం మామూలే !

ఉదయం లేచే సరికి పిల్లల్ని తీసుకొని కొడుకు కాన్వెంట్‌కు వెళ్తాడు. అక్కడ్నుండి అలా ఆఫీసుకు వెళ్ళిపోతాడు.

సాయంత్రం తను పడుకున్నప్పుడు వస్తారు. రాత్రి భోజనానికి లేచినప్పుడు పిల్లలు తమ గదిలో చదువుకుంటుంటారు. కొడుకు తన ఆఫీసు పని చేసుకుంటాడు.

అవును !

తను పనీ పాటా లేకుండా పక్షవాతం వచ్చినదాన్నా మంచానపడి ఉంటె వాళ్ళు తమ పనులు మానేసి తన చుట్టూ కూర్చొని మాత్రం ఏం చేస్తారు ? ఎవరి పన్లు వాళ్ళవి.

ఎందుకూ కొరగాకుండా పోయింది తనే ?

తను ఎన్ని ఇబ్బందులు — ఇక్కట్లు పడి చదివించింది కొడుకుని.

కొడుకు ప్రయోజకుడయ్యేసరికి తను అప్రయోజకురాలయింది. అదృష్టహీనురాలై మిగిలిపోయింది తను.

కళ ... కళ లాడిన కళ్ళు కళ తప్పి కాంతి విహీనమై పోయాయి.

ఎంత దూరంలో ఉన్నా పరిచయున్ను

వ్యక్తిని ఇట్టే పసిగట్టి గలిగిన కళ్ళు — గాజ గోళీల్లా మిగిలిపోయాయి.

అంధత్వం !

ఎదర బ్రతుకంతా గాఢాంధకారం.

తను చీకటిలోకి— కూపంలాంటి అంధకారంలో అడుగు పెట్టిన ఆర్నెల్లకి కొడుకు చదువుకున్న చదువుకి 'రాజా' లాంటి ఉద్యోగం వెదుక్కుంటూ వచ్చింది.

ఉద్యోగంవచ్చిన నెల్లాళ్ళకి ఏ ఆడంబరాలూ— అట్టహాసాల్లేకుండా కోడల్ని ఇంటికి తీసుకు వచ్చాడు కొడుకు.

పదేళ్ళు గడిచిపోయాయి.

ఈ పదేళ్ళూ తన బ్రతుకిలాగే మంచాన పడి మూలుగుతోంది.

చూపు పోయిన కొత్తలో కొడుకు ఆపరేషన్ చేయిస్తానన్నాడు. తనకి మళ్ళా చూపొస్తుందన్నాడు. అప్పో — సప్పో చేసి తనకి ఎలాగైనా ఆపరేషన్ చేయిస్తానన్నాడు.

అప్పుడు —

అప్పుడు తనే కాదంది

ఈ ఆఖరి క్షణాల్లో —

ఆరిపోయే ఈ కడప్రాణం కోసం ఎందుకు వేలకు వేలు తగలెయ్యటమనుకుంది.

ఇప్పుడిప్పుడే ఆర్థికంగా రాజుకుంటున్న తన కొడుకు బ్రతుకుని తన దరిద్రంతో ఆర్పేయడం ఇష్టంలేదు.

కోడలూ బ్రతిమలాడింది.

ససేమిరా కాదంది తను.

ఎందుకు ?

డబ్బు !

డబ్బు !... డబ్బు !

ఇన్నేళ్ళూ తను ఎన్ని ఇబ్బందులు పడింది ఆ డబ్బు కోసం ? ఎన్ని కష్టాలు పడింది ఆ డబ్బు సంపాదించటం కోసం ?

అష్టకష్టాలుపడి ఒక పూట తినీ-తినక కొడుకుని చదివించుకుంది.

తన ఇన్నేళ్ళ వూబిలాంటి దరిద్రం నుండి—

తన ఇన్నాళ్ళ బురదలాంటి బీదరికం నుండి కమలంలా వికసించిన తన కొడుకు జీవితాన్ని తన దౌర్భాగ్యంతో నాశనం చేయడం తనకి సుతరామూ ఇష్టంలేదు.

కానీ,

ఇప్పుడు —

ఇప్పుడనిపిస్తోంది.

చూపు వస్తే బావున్ననిపిస్తోంది.

ముద్దు—ముద్దుగా మాట్లాడే మనవళ్లని చూడాలని — ముద్దొచ్చే వాళ్ల రూపాల్ని కాంచాలని — తనివితీరా వాళ్లని ఆలింగనం చేసుకోవాలని —

నా కొనవూపిరిలో వూపిరి పోసుకుంటున్న ఆశ అదే !

నెరవేరుతుందా ?

ఈ అంతిమ క్షణంలో నా 'ఆఖరి కోరిక' ఆ భగవంతుడు నెరవేరుస్తాడా ?

భగవాన్ !

ఈ చిన్న కోరిక నెరవేర్చి నన్ను నీలో కలుపుకోవయ్యా ! నా బ్రతుక్కి చిన్ని భాగ్యం చాలు—భగవంతుడా ! చాలు !

నా మనసుని పట్టి పీడిస్తున్న 'ఆశ' కోడలు గ్రహించినట్టుంది. నా ముందరే నా 'కళ్ల' ఆపరేషన్ గురించి కొడుకుతో అంది.

వాడేమన్నాడు ?

వాడామాట అన్నప్పుడు తనెంత కుమిలిపోయింది. తన హృదయం ఎలా కుమిలిపోయిందీ వాడా క్షణం గ్రహించగలిగాడా ?

ఒక్కగా నొక్క కొడుకని — వాడి పురోభివృద్ధి కోసం తన్ని పూటలు కడుపు కాల్చుకుని — కన్నీళ్లతో కడుపు నింపుకొని — వాడి చిన్న మనసుకి ఎప్పుడూ కష్టం కలగకూడదని ఎన్ని జాగ్రత్తలు తీసుకు పెంచింది ?

కానీ—

ఇప్పుడు వీడు ఎలా మాట్లాడుతున్నాడు ?

"ఇప్పుడు — ఈ ముసలి వయసులో నీకు ఆపరేషన్ చేయించడం మంచిది కాదమ్మా !

అయినా, నీకు ఇప్పుడు ఏం కరువయింది ? పైంకి తింటూ కూర్చోక—లేనిపోని ఇబ్బందులు ఎందుకు కొనితెచ్చుకోవడం ?

అదీగాక, నిన్ను హాస్పిటల్లో జాయిన్ చేస్తే నీ దగ్గరుండడానికి ఎవరున్నారు చెప్పు. రోజూ నీ కోసం — నిన్ను చూడ్డానికి రావాలన్నా మనిషికి అయిదు రూపాయలు బస్సు చార్జీలే అవుతాయి. పోతేపోని వెధవ డబ్బు ! బస్సులో !? నానాయతనా పడితేగాని చీమపుట్టల్లాంటి జనాన్ని తప్పించుకొని బస్సులు ఎక్కలేం."

నిజమే వాడన్నదీ నిజమే !

కానీ,

చూపు వస్తే బాఁవున్నన్న ఆలోచన నన్ను వేధిస్తూనే ఉంది.

ఆ రోజు —

వీధిలో ఏవో కేకలు !

లౌడ్ స్పీకర్ల గోల.

మనసుండబట్టక కోడల్ని పిలిచి అడిగాను.

"ఎవరో మహిళా సంఘంవారు మనూర్లో ఉచిత నేత్ర చికిత్సా శిబిరం పెడతారట. ఎవరైనా కళ్ల ఆపరేషన్ చేయించుకోవాలనుకుంటున్న వాళ్లు రేపు ఉదయం ఎనిమిది గంటలకు దేవస్థానం వారి అతిథి గృహాలదగ్గరకు రమ్మంటున్నారు."

"నిజంగానా ?"

"అవునండి. ఆ గోల అదే !"

"నేనూ చేయించుకోనా ?"

"మీ ఇష్టం. మనూర్లోనే కదా! పర్లేదు. ఇబ్బంది ఉండదు."

"నాకు చూపు వస్తుందంటావా ?"

"ఎందుకు రాదూ ? అదీగాక, ఇప్పుడు వస్తున్న డాక్టర్లు వైజాగ్ పెద్దాసుపత్రి వాళ్లేనట. కళ్లు పరీక్షించి చూపువస్తుందంటే ఆపరేషన్ చేస్తారు. లేదా, రాదని చెప్పి పంపించేస్తారు'''

"అబ్బాయి వస్తే అడుగుదాం !"

"ఆయన కాదనరులెండి."

ఆ వారం తర్వాత—

చూపు వచ్చిన తక్షణం మొట్టమొదట కోడల్ని చూసింది.

పుత్తడి బొమ్మలా ఉంది.

ఇద్దరు పిల్లల తల్లిలా లేదు. నవనవలాడుతూ పెళ్ళికాని పిల్లలా ఉంది.

పిల్లలో !

ముద్దబంతి పువ్వుల్లా ముద్దుగా ఉన్నారు. బందరు లడ్డూల్లా— కోనసీమ కొబ్బరికాయల్లా ఆరోగ్యంగా— ఆకర్షణీయంగా, పాలడబ్బాలమీది పిల్లల్లా ఉన్నారు.

వాళ్లు అచ్చం తనలాగే ఉన్నారు.

తెల్లగా అప్పుడే వికసించిన విరజాజుల్లా ఉన్నారు.

కొడుక్కి తగ్గ కోడలు.

ఆ ఇద్దరికీ తగ్గ సంతానం.

ముచ్చటగా ఉంది సంసారం.

అందుకేనేమో అప్సరసలాంటి కోడల్ని ఏరికోరి కులాంతరమైనా ఆమెనే చేసుకున్నాడు.

కొత్తగా కట్టిన ఇల్లు !

రాములవారి పర్ణశాల్లా ప్రశాంతంగా ఉంది.

దూరంగా నిలబడి చూస్తే ఎంత బావుంది.

లక్కపిడతలా ఉన్న ఇల్లు. ఇంటి చుట్టూ ప్రహరి ! ఇంటిముందు కాలిబాట కిరువైపులా రకరకాల పూలమొక్కలు.

కాంపౌండ్ గేటు కటూ ఇటూ ఏపుగా ఎనుబోతుల్లా పెరిగిన అశోక వృక్షాలు.

కాంపౌండ్ గేటు దగ్గరనుండి ద్వారం వరకూ పైన పందిరిలా అల్లుకున్న మనీప్లాంట్ కాడలు బంగారుతీగల్లా — ఆకులు చంద్రబింబాల్లా ఉన్నాయి.

ద్వారంముందు వసారాలో సోఫా !

సోఫాముందు టీపాయ్ !

ద్వారం దాటాక హాలు !

హాలుకు నలుప్రక్కలా నాలుగు గదులు.

అందులో ఒక గది తనకు కేటాయించారు.

మిగిలిన మూడు గదుల్లో ఒకటి పడక గది. ఒకటి కొడుకు తన ఆఫీసు పని చేసుకోవడానికి 'డ్రాయింగ్ రూమ్'గా వాడుకుంటున్నాడు. మూడోదాంట్లో పిల్లల పుస్తకాలు, బట్టలు, డ్రెస్సింగ్ టేబులు అన్నీ ఉన్నాయి.

నాలుగో గదిప్రక్కన చిన్న వరండా ఉంది. ఆ వరండాలోనుండి పెరట్లోకి దారి ఉంది.

పెరట్లో ఓ మూల వంటగది. కాంపౌండ్ దగ్గరగా బాత్‌రూం – లావెట్రీ ఉన్నాయి.

ఇల్లంతా పదేపదే పరికించి – పరిశీలించి చూసాను. ఆ రోజంతా ఇంటిని – ఇల్లాల్ని – పిల్లల్ని తనివితీరా చూసాను.

ఆ సాయంత్రం ఆఫీసునుండి కొడుకు వచ్చాడు.

తను ఎంత అదృష్టవంతురాలు !

తను పనిచేసిన వారి ఇళ్లన్నీ ఇలాగే ఉండేవి.

దర్జా – దర్పం ఆ ఇంటివాళ్ల సొత్తే అనుకుంది.

ఆ ఐశ్వర్యం తన ఇంటినీ వరిస్తుందనుకో లేదు. తన సంతానానికి, సంసారానికి ఇంతటి వరం సంప్రాప్తిస్తుందనుకోలేదు.

రోజులు గంటల్లా గడిచిపోతున్నాయి.

గంటలు ఘడియల్లా సాగిపోతున్నాయి.

ఇన్నాళ్ళూ తన మానాన తను ఓ మూల్న తింటూ కూర్చోవటంలేదు.

ఇల్లంతా కలియ తిరుగుతూ తనకు తోచిన పని చేస్తోంది. అడపా దడపా కోడలికి వంట పనిలో సాయంచేస్తోంది.

పిల్లలకి స్నానం చేయించటం– కొడుక్కి నీళ్ళు అందించటం – కోడలికి తల రుద్దటం– అన్నీ తనే చేస్తోంది.

ఇన్నాళ్ళూ ముసలిదనుకున్న తను ఇప్పుడు మొరటుదాన్లా ఎలా తిరగ గలుగుతోంది.

ఈ సంతోషం – సంబరం నా కడప్రాణం కడతేరే వరకూ ఇలాగే సాగిపోతే బాగున్ను.

దేవుడు కూడా ఓకోసారి చాలా విచిత్ర మైన నాటకాలు ఆడతాడు. సవ్యంగా సాగుతున్న సెలయేర్లో రాయిపిక్క వేసి 'సుడులు' సృష్టించి ఆనందించే, చిన్న కుర్రాడిలా కొన్ని జీవితాల్లో అనుకోని సంఘటనలు సృష్టించి వింత తిలకిస్తాడు.

అలాంటి సంఘటన నా ఈ ఆఖరి క్షణాల్లో ఎదురవుతుందని నేనూహించలేదు.

## క ళ్లు

ఆ రోజు –

ఆనాటి రాత్రి –

అతి భయంకరరగా గడిచింది.

ఆక్షణం –

చచ్చిపోవాలనిపించింది. కళ్లు పొడుచుకు చావాలనిపించింది.

భగవాన్ !

ఈ ఘోరం చూడ్డానికేనా నన్నిన్నాళ్ళూ బ్రతికించావు ? చూపులేని నాకు చూపు ప్రసాదించావు ?

తను కలగనలేదు కదా !

లేదు... లేదు... లేదు.

నిజం –! యదార్థం –! వాస్తవం –!

నా కళ్ల ముందు కసాయిల్లా వాళ్లు –?

భగవాన్ నాకెందుకీ శిక్ష.

బ్రాహ్మణ పుట్టుక పుట్టి –

సత్సాంప్రదాయం గల కుటుంబంలో జన్మించి– అగ్నిలాంటి పవిత్రమైన ఆచారాన్ని– వంశ ప్రతిష్ఠని మంటగలిపి కులభ్రష్టుడై – ఛీ ... వీడా తన కొడుకు ?

వీడికా తను జన్మనిచ్చింది ? ఆ మారాజు కడుపున – వేదవేదాంగాలు ఏకధాటిగా వల్లించగల మహాపండితుడు– నిష్ఠాగరిష్ఠుడి కడుపున – ఈ దుర్మార్గుడా జన్మించాడు.


కులం కంటె గుణం ముఖ్యమని–

మంచి ఆచరణే ఆచారమని–అలాంటి నీతి దాయకమైన ఆచారాన్ని ఆత్మశుద్ధిగా ఆచరించ గలిగిన నాడే నిజమైన మనిషని వాదించే అలాంటి ఉన్నతుడి వారసుడా వీడు ?

కాదు...కాదు !

కారణ జన్ములై వెలిగిన మహా పండితుల వంశంలో వంశోద్ధారకుడుగా ఈ నీచుడా మిగిలాడు ?

దేవుడా ? ఏమిటీ నీ లీల ? !




### "అడకత్తెరలో పోకచెక్క"

పుట్టినింటికి చెప్పలేక
మెట్టినింటిని మెప్పించలేక
వరకట్న పిశాచపు
వాడి కోరల్లో
నలిగిపోతోంది
నేటి నవ వధువు
''అడకత్తెరలో పోకచెక్కలా''

— కుమారి కె. వి. సూర్యలక్ష్మి

కోడలు !

కులాంతరమైనా వాళ్ల వివాహాన్ని తను సమ్మతించింది. కులం కంటే గుణం ప్రధాన మన్న తన 'దేవుడి' మాట మనసులో మెదిలి.

కానీ,

గుణం కూడా గుడిసేటిదని – పుట్టుకతో సంక్రమించిన పాడుబుద్ధులు పుడకలతో గాని పోవంటారు. ఇందుకేనేమో !

కోడలే తన కొడుకుని అపమార్గం పట్టించిందా ? ఏమో ?

అయినా వాడి కుండాలి.

గొంతు ఎండుకు పోతోంది. నోరు పిడచ కట్టుకుపోతోంది.

కానీ,

ఆ పాపిష్టి చేతో పాపపంకిలమైన నీరు కూడా త్రాగాలనిపించటం లేదు.

ఆ వారం–

ఆకలితోనే గడిపాను. పచ్చి మంచినీళ్లు కూడా ముట్టుకోలేదు.

కొడుకు గాబరా పడతాడని తెలుసు.

కొడుకు,

ఊం!

ఎంత నిజాయితీగా పెంచింది వాడ్ని. ఎంత దర్జాగా పెంచింది ఎంత నీతిగా సాకింది !

ఏనాడైనా సాంప్రదాయాన్ని కాదని– ఆచారాన్ని వదలిపెట్టి బ్రతికిందా ?

పవిత్రమైన యజ్ఞోపవీతాన్ని ఏం చేసాడో ఆ దౌర్భాగ్యుడు ?

ఎవరో పీక నులిమేస్తున్నట్లనిపిస్తోంది.


గుండెల్నెవరో పిడికిలితో పిసుకు తోన్నట్లుంది

ఎవరు ?

మృత్యువు !

యముడు !

భగవంతుడా ? ఇప్పుడా–ఇన్నాళ్లకా నాకు విముక్తి. తీసుకుపో భగవాన్ ! తీసుకుపో ! ఈ జన్మకీ శాపం చాలు. ఈ బ్రతుక్కి – దరిద్రం చాలు.




### కె. జీ. — కరీంనగర్

నా వయస్సు 20 సంవత్సరాలు. అప్పుడప్పుడు 5 సెకన్లు గుండెల్లో నెప్పిలాగ వస్తుంది. ఈ నెప్పి రెండు సంవత్సరముల నుండి వస్తోంది. ఈ నెప్పి వచ్చినప్పుడు కడుపు త్రిప్పటం, వాంతులవటం, స్పృహకోల్పోవటం లాంటివి ఏమీ వుండవు, మామూలుగానే వుంటుంది. ఇది ప్రమాదమా?

★ మీరు బేరియం మీల్ వగైరా పరీక్షలు చేయించుకొని కడుపులో అల్సర్ లేదని తీర్మానించుకోవలసి ఉంది. శస్త్ర వైద్యుల సలహా ప్రకారం మందులు వాడవలసి ఉంటుంది.

### ఆర్. కె. - గుంటూరు

నేను నాలుగు నెలల క్రితం ఒక ఆమెతో కలిసాను. కలిసిన నాలుగు రోజులకు అంగమునుండి చీము వచ్చినది. మందులు వాడాను. తగ్గిపోయినది. 15 రోజుల తరువాత అంగంపై అనేక పొక్కులు లేచాయి. ఇంతవరకు మానలేదు. అంగానికి ఏదైనా తగిలితే చాలా నొప్పిగా వుంటుంది.

★ దీనిని షాంక్రాయిడ్ అని అంటారు. దీనికి స్ట్రెప్టోమైసిన్, సల్ఫా డిమిడీన్ వంటి మందులు బాగా పని చేస్తాయి. "జిడాక్స్" అనే మందుని పూటకి రెండువంతున వరుసగా ఆరు పూటలు వాడితే మంచిది.

### సి. జె. — కడప

గ్యాస్ట్రో ఎంటరైటిస్ అంటే ఏమిటి? నాకు గ్యాస్ట్రిక్ సంబంధించిన జబ్బువున్నది. సరిగ్గా జీర్ణము కాదు. కాయగూరలు, మాంసాహారము జీర్ణము కావు. శరీరము నిస్సత్తువగా, అలసటగా వుండును చపాతీలు గుడ్లు, పాలు వాడినా గూడా బాధను అనుభవించ వలసి వుంటోంది?

★ కడుపు భాగము, చిన్న — పెద్ద ప్రేవులు మొత్తంగా గాని, వాటిలో భాగంగాని వాచినప్పుడూ ఏర్పడే రోగాన్ని గ్యాస్ట్రోఎంటరైటిస్ అని అంటారు. ఆహారం క్రమబద్ధంగా తీసుకొంటూ, శరీర వ్యాయామం చేసేవారికి, ఇతర రోగాలేవీ లేనప్పుడు, జీర్ణం అవకపోవటం అంటూ ఉండదు. మీరు మలపరీక్ష చేయించుకోవటం చాలా అవసరం. అందులో ఏమీలేదని తెలిసినప్పుడు పైన చెప్పినట్లుగా వ్యాయామం చేయండి.

### ఎమ్. బి. ఎల్. — సికింద్రాబాద్

మా అత్తగారి వయస్సు 60 సంవత్సరములు. ఆమెకు కడుపులో గడ్డ వచ్చినది. ఉస్మానియా హాస్పటల్‌లో ఆపరేషన్ చేసారు. 2, 3, రోజులు కోమాలో వున్నారు. తరువాత తగ్గినది. ఇంటికి తీసుకొనివచ్చి 4 నెలలయినది. ఈ ఆపరేషన్ అయ్యాక మతిమరుపు వచ్చినది. ఎప్పుడో చాలా ఏండ్ల క్రితం జరిగినవి బాగానే చెబుతున్నారు. కాని ఇప్పుడు జరిగినవి చెప్పలేకపోతున్నారు. అడిగినదే పదిసార్లు అడుగుతున్నారు. మాకు చాలా ఇబ్బందిగా వుంటోంది. దీనికి కారణమేమిటి? మందులేమైనా వున్నాయా?

★ దీనిని రిట్రోగ్రేడ్ అమ్నీసియా అని అంటారు. దీనికి చాలా కారణాలున్నాయి. ముఖ్యంగా మెదడులోని నరాలు 'అలసట' చెందినప్పుడు ఇలా అయ్యే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక చికిత్స అంటూ ఏవీలేదు. వయస్సు మీరిన వారిలో రక్తనాళాలలో ఏర్పడగల మార్పులవల్ల ఇలా జరిగే అవకాశం ఉంటుందని కొందరి అంచనా.

---

ఇన్నాళ్ళూ ఎన్ని కష్టాలుపడి బ్రతికినా — ఎంత ఇబ్బందిని—ఎన్ని ఇక్కట్లని అనుభవించినా నాకు ఆత్మ సంతృప్తినే ఇచ్చింది.

కానీ,

ఈ కడ బ్రతుకులో చూపు ప్రసాదించి నన్ను — నా ఆత్మని చిత్రవధ చేసావు.

ఎంత భయంకరమైన శిక్ష వేసావు.

నెమ్మది... నెమ్మదిగా —

కొంచెం... కొంచెంగా —

బరువుగా ఉన్న రెప్పల్ని ఎత్తి చూసాను.

అది ఆఖరి చూపు.

మంచంచుట్టూ కొడుకూ— కోడలు— డాక్టరూ — పిల్లలూ :—

కొడుకు కళ్ళ నీళ్ళ దించుకుంటున్నాడు.

కోడలు చీర చెంగుతో కళ్ళొత్తుకుంటోంది.

పిల్లలు ఏం జరుగుతుందో అర్థంకాక అయోమయంగా నావైపు చూస్తూ నిలబడ్డారు.

పిల్లలు!

పసిపిల్లలు భగవంతుడితో స మా న ం అంటారు. తప్పొ ఒప్పొ తెలిని వయసు వాళ్ళది. ధర్మా ధర్మ విచక్షణ తెలిని పిల్లలు.

వాళ్ళనైనా ఈ పాపానికి దూరంగా పెంచితే ఎంత బావున్ను?

కొడుకుని — కోడల్ని చూడాలనిపించటం లేదు. పిల్లలవైపు తనివితీరా చూసాను.

"అమ్మా... అమ్మా"

కొడుకు పిలుస్తున్నాడు.

కొడుకు ఎంతో ఉన్నతంగా పెరిగాడనుకుంది. కానీ, ఇంతలా ఉచ్చం — నీచం తెలిని ఉన్మాదవుతాడనుకోలేదు.

భార్యా — భర్తలిద్దరూ ఎదురెదురుగా కూర్చొని— తప్ప త్రాగుతూ— మాంసం తింటూ కూర్చున్నారు.

> **అంకితం**
>
> నాలో సాహిత్యానికి ప్రేరకుడు, ప్రోత్సాహకుడు, అయిన శ్రీ ఇందూ రమణకు కృతజ్ఞతలతో ...
>
> — కుమారి బి. జయంతి

తనకెందుకో మెలకువ వచ్చి నీళ్లకోసం వాళ్లగది దాటి వెళ్లబోయింది.

వీళ్ళ రాత్రి పదిగంటల వరకూ భోజనం చెయ్యనిదిందుకా?

మాంసం!

కోడిమాంసం!

ఛీ!

చతుర్వేదాలూ ఆవపోసన పట్టిన వేద పండితుడి కడుపున పుట్టి నీమడిలా — కట్టు బొట్లు కాలదన్ని త్రాగుబోతై మాంసాన్ని మెక్కంలా మేస్తాడని కలగనలేదు.

కోడలో — ! అది ఆడదా !?

ఆ రోజు నే చూసిన సంఘటన గుర్తొచ్చే సరికి శరీరం గగుర్పొడిచింది.

కళ్లముందు కోడిపుంజు గిలగిలా తన్నుకుంటూ ప్రాణం పోతూంటే నా వైపు బేలగా చూస్తూ ఏదో అంటోన్నట్టుంది!

నా కళ్లని తన సూది ముక్కుతో పొడుస్తోన్నట్టుంది.

బాధగా కళ్లు మూసుకున్నాను.

అదే నా ఆఖరి చూపు! ★